తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కుప్పంలో జాతీయ పతాకాలతో ఏక్తా మార్చ్!




కుప్పం, నవ ంబర్ 24

ప్రభాతవార్త

దేశ సమగ్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం ఉకు క్కమనిషి సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ జెండాలతో ఏక్తా ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ మనదేశం ఏకం - మనబలం ఏకం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలని సూచించారు. కార్యక్రమంలో కడ పి.డి.వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం , పికెఎం ఉడా ఛైర్మన్‌డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్

## సామాన్యునికి
# కూర 'గాయాలు'

### దడపుట్టిస్తున్న ధరలు

సమాజంలో ధరల దరువు సాగుతుంది.నిత్యావసర సరకుల ధరలు అదుపులో ఉండగా ప్రకృతి ప్రసాదించే కూరగాయల ధరలు సామాన్యునికి గాయాలు కల్గిస్తున్నాయి.ఇటీవల మోంథా తుఫానుతో కూరగాయల పంటలు ధ్వంసమయ్యాయి.దాంతో మార్కెట్‌లో ధరలు దడపుట్టిస్తున్నాయి. నెల క్రితం రూ.వందకు 8కిలోల టమోటాలు వేలం పాటలు పాడారు.ఏ కూరగాయ అయినా కిలో రూ.20లు మించలేదు. అయితే నేడు మార్కెట్లో కూరగాయల ధరలు దడ పుట్టిస్తున్నాయి. కిలో టమోటా రూ.80 అంటే సామాన్యుడికి చలి కాలంలో కూడా ముచ్చెమటలు పట్టిస్తున్నాయి.



శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త

ఓ వైపు వైద్యశాఖ ప్రతి మనిషి శాఖాహారిగా మారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచిస్తున్నారు. అయితే మార్కెట్‌కు వెళ్ళిన సామాన్యుడు కూరగాయల ధరలు విని బెంబేలెత్తి పోతున్నారు. చలి కాలంలో కూడా కూరగాయల ధరలు విని ముచ్చమటలను తుడుచుకుంటున్నారు. 'ఏం కొనేటట్టు లేదు. ఏం తినే టట్టు లేదంటూ' నిట్టూరుస్తున్నారు. నెల క్రితం మార్కెట్లో కూరగాయాలు కారుచౌకగా దొరికేవి. కానీ సోమవారం మార్కెట్లో ధరలను గమనిస్తే దడ పుడుతుంది. నెల క్రితం టమోటా కొనే దిక్కులేక రూ.వందకు 8కిలోలు అంటూ వేలం వేసారు. కొందరు వ్యాపారులు కొనుగోలు చేసిన టమోటాలను మున్సిపల్ చెత్త కుండీల్లో పారబోసారు. కానీ నేడు కిలో టమోటాలు రూ.80లకు పెరిగింది. మార్కెట్లో నిత్యావసర సరకులు ధరలు అదుపులో ఉంది. అయితే మిరపకాయలు, చింతపండు ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. పంటలు లేకపోవటంతో ఈ ఏడాది ధరలు అధికంగా ఉంటాయని చెబుతున్నారు.కానీ పప్పుల ధరలు అదుపులో ఉన్నాయి. ఏ పప్పు కూడా కిలో రూ.120 దాటలేదు. ఇక వంట నూనెల ధరలు అదుపులో ఉండగా కూరగాయాల ధరలు గాయాలు కల్గిస్తున్నాయి. మార్కెట్‌లో ధరలు పరిశీలిస్తే కాకర కాయలు, బెండకాయలు, వంకాయలు కిలో రూ.80లు, క్యారెట్ కిలో రూ.90 లు కాలిఫ్లవర్, బీన్స్,అల్లం, పచ్చిమిరపకాయలు కిలో 120లు, దొండకాయలు, ముల్లంగి కిలో రూ.60లు పలుకు తుండగా మామిడి కాయలు కిలో రూ.180లు అధిక ధర పలుకుతుంది.మార్కెట్లో ఒక్క ఉల్లగడ్డలు మాత్రం కిలో కేవలం రూ.40 ఉంది. ఇక నిత్యం ఉపయోగించే కొత్తమిర,పుదిన కట్ట రూ.20లు ఉండగా కరివేపాకు కిలో రూ.80లు పలుకుతుంది. మార్కెట్లో ధరలు అధికంగా ఉన్నాయని శుక్రవారం సంతకు వెళ్ళినా అక్కడ కూడా ధరలు దడ పుట్టిస్తున్నాయి.అయితే శ్రీకాళహస్తిలోని రిలయన్స్ మార్టులో మాత్రం ధరలు అదుపులో ఉన్నాయి. దాంతో సామాన్యుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రస్తుతం పెళ్ళిల సీజన్. కూరగాయల ధరలు అదుపు తప్పటంతో ఫంక్షన్లు నిర్వహించే వారు క్యాటరింగ్‌కు ఆర్డర్లు ఇస్తున్నారు. వివాహాల సీజన్‌లో ధరల దరువుతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు.

# వైభవంగా రథోత్సవం

### - భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు
### అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు









అశ్వ వాహనంపై కల్కి అవతారంలో పద్మావతిదేవి

తిరుచానూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:

తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. సాయంత్రం అశ్వ వాహనంపై కల్కి అవతారంలో శ్రీహరి వక్షస్థల నివాసి పద్మావతి దేవి భక్తులను అనుగ్రహించారు. అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలుపి సహస్రనామార్చన నిత్య అర్చన నిర్వహించారు. తర్వాత అమ్మవారి ఉత్సవర్లను సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకల దేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు రధాని లాగి తన్మయత్వాన్ని పొందారు. మధ్యాహ్నం ఆలయ ముఖమండపం వద్ద స్నపన తిరుమంజనం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం వాహనం మండపంకు అమ్మవారి ఉత్సవర్లను వేంచేపు చేసి వివిధ రకాల పుష్పాలు వజ్ర వైడూర్య మణి మాణిక్యాలతో స్వర్ణలంకార శోభితురాలు అయినా పద్మావతి దేవిని కల్కి అలంకారంలో అశ్వ వాహనంపై కొలువుతీర్చారు. భజనలు, కోలాటాలు నడుమ శ్రీమహాలక్ష్మి భక్తులను అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులైనారు. వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరెంటెంట్ రమేష్, ప్రసాద్, సీఐ సునీల్ కుమార్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఎస్ఐ సాయినాథ్, ఆర్జిత ఇన్స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్స్పెక్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో వైభవంగా కార్తీక దీపారాధన

కాణిపాకం, నవంబర్ 24 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో తమిళ కార్తీకమాసం సోమవారం కార్తీక దీపారాధన అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం. కార్తీకమాసంలో ప్రతి సోమవారం శివాలయాలలో దీపాలను వెలిగించి మహిళలు మొక్కులు తీర్చుకుంటుంటారు. ఈమేరకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమణికంఠేశ్వరాలయ ప్రాంగణంలోని ఉసిరి, మారేడు చెట్టుకింద మహిళలు సోమవారం రోజున ఉదయం నుండి రాత్రి వరకు పెద్దఎత్తున దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాణిపాకం పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్దఎత్తున దీపారాధన కోసం తరలిరావడంతో మణికంఠేశ్వరాలయం మహిళా భక్తుల రద్దీ నెలకొంది. ఇదిలా వుండగా ఆలయంలో ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

మణికంఠేశ్వరాలయంలో ఉసిరి చెట్టుకింద దీపాలు వెలిగిస్తున్న మహిళలు →



## ఎట్టకేలకు... ట్రస్ట్ బోర్డు నియామకంపై జీఓ జారీ





కాణిపాకం,నవంబర్ 24 ప్రభాతవార్త:

కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం పాలకమండలి నియామకంపై ఎట్టకేలకు ప్రభుత్వం సోమవారం జీఓ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవుల పందారంలో భాగంగా కాణిపాకం దేవస్థానం పాలకమండలి ఛైర్మన్‌గా వి.సురేంద్ర బాబు అలియాస్ మణినాయుడును సెప్టెంబర్ 18న ప్రభుత్వం నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. అయితే అప్పట్లో సభ్యులను ఎవ్వరిని నియమించలేదు. ఈనేపథ్యంలో 20 రోజుల అనంతరం గత నెల 8న మణినాయుడు మినహా మిగిలిన 16 మందిని పాలకమండలి సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ప్రక టించింది. ఇందులో 13 మంది టీడీపీ, ఇద్దరు జనసేన పార్టీ, ఒకరు బిజెపీ పార్టీకి చెందిన వారిని సభ్యులుగా నియమించింది.అయితే ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి జీఓను విడుదల చేయలేదు. దీనితో పాలకమండలి ప్రమాణస్వీకారం చేసే అవకాశం లేకుండా పెండింగ్‌లో పడింది. అయితే రెండు నెలల అనంతరం పాలకమండలి సభ్యులుగా వి.సురేంద్రబాబు, అలియాస్ మణినాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ బివి.నరేష్, పరిమి చంద్రకళ, కెఎస్.అనుసూయమ్మ, కత్తి సుధాకర్‌రెడ్డి, సంధ్యారాణి దేవరకొండ, సునీత గుంటుపల్లె, కొత్తపల్లె శివప్రసాద్, టివి.రాజ్యలక్ష్మీ, ఊట్ల నాగరాజు నాయుడు,శ్రీపతి సతీష్, పెరుమాళ్ సుబ్రమణ్యంరెడ్డి, చల్లా కృష్ణవేణి, పద్మలతా కనకరాజులు, వసంత, వి,శ్రావణిలను సభ్యులుగా నియమిస్తూ ఎట్టకేలకు ప్రభుత్వ జీఓ విడుదల చేసింది. ఈనేపథ్యంలో ప్రస్తుతం సభ్యులుగా ప్రకటించిన మణినాయుడును ఇదివరకే ప్రభుత్వం ఛైర్మన్‌గా ప్రకటించడంతో ప్రమాణ సీ ్వకారం సందర్భంగా మణి నాయుడు ఛైర్మన్‌గా ఎన్నిక కావడం లాంచన ప్రాయమే. మణినాయుడును ఛైర్మన్‌గా ప్రకటించి మరో 20 రోజుల అనంతరం సభ్యులను ప్రభుత్వం ప్రకటించనప్పటికి ఇందుకు సంభందించి జీఓ రెండు నెలలు అయినా విడుదల చేయకపోవడంతో పాలకమండలి నియామకంల సిందిగ్ధంలో పడింది.ఎట్టకేలకు రెండు నెలల అనంతరం 17 మంది పాలకమండలి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎం.హరి టజవహార్‌లాల్ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే దేవస్థానంలోని సీనియర్ ప్రధాన అర్చకుడిని ఎక్స్ అఫిషియో సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేసే అవకాశముంది.

**సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే**

సీఎం చంద్రబాబునాయుడును అమరావతిలోని ఆయన నివాసంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాణిపాకం స్వామివారి ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి మెమెంటోను అందజేశారు. అలాగే విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహార్‌లాల్ పాలకమండలికి సంభందించి జీఓ పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. పాలకమండలి ఛైర్మన్‌గా నియ మితులైన మణినాయుడు, ఐఏఎస్ అధికారిణి డి.హరితలు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ చౌడేపల్లి



బెంగళూరులో హత్యకు గురైన యువతి, హంతకుడిగా భావిస్తున్న గోవర్ధన్(ఫైల్‌ఫోటో)

చౌడేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

బెంగళూరులో యువతి హత్య జరగడంతో అందుకు కారణంగా అనుమానిస్తున్న మూలాలు చౌడేపల్లిలో వున్నాయని ప్రచారం జరగడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దకొండామర్రికి చెందిన ప్రేమ్‌హర్షవర్ధన్ అనే లోకవర్ధన్ డిగ్రీ నుంచి ఎంబిఏ వరకు తిరుపతి లోనే విద్యనభ్యసించాడు. చదువు పూర్తయినప్పటికీ మూడేళ్ళుగా ఉద్యోగ వేటలో అక్కడే వున్నాడు. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం మదనపల్లి నుంచి బోయకొండ మీదుగా తన సొంత గ్రామం పెద్దకొండామర్రికి వచ్చినట్లుగా అతని స్నేహితులు తెలుపుతున్నారు. రాత్రి 7గంటల ప్రాంతంలో తాను మరణిస్తున్నాననీ, శవాన్ని గ్రామానికి సమీపంలోని పెద్దచెరువులో తీసుకోవాలని కుటుంబ సభ్యులకు సెల్‌ఫోన్ నుంచి మెసేజ్‌లు చేసాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో రాత్రిరాత్రే చెరువు మొత్తం గాలించారు. ప్రయోజనం లేకపోవడంతో వారు వెనుతిరిగారు. ఆ సమయంలో కొందరు నాయకులు మిస్సింగ్ కేసు నమోదు చేయాలని పోలీసుపై ఒత్తిడి తెచ్చారు. ఇదిలా వుండగా సోమవారం మధ్యాహ్నం ఒక మెసేజ్ అందరిలో కలకలం సృష్టించింది. ప్రేమహర్షవర్ధన్ అనే గోవర్ధన్ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం బిక్కింగారిపల్లి దేవీశ్రీ(21)ని బెంగళూరులో హత్య చేసినట్లుగా సోషియల్ మీడియాలో హల్‌ఛల్ చేసింది. దీంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అంతే కాకుండా ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడంతో నిజంగా యువతిని హత్యచేసి పరారీపై వచ్చిన వ్యక్తి ఇక్కడ ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ డ్రామా ఆడినట్లుగా కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రేమహర్షవర్ధన్ పట్టుబడితే తప్పా అసలు విషయం బయటపడదని ఇంకొందరంటున్నారు.

## ప్రేమపెళ్ళికి పెద్దలు నిరాకరించారని యువతి ఆత్మహత్య



చౌడేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

ప్రేమ పెళ్ళికి నిరాకరించారని ఓ యువతి ఉరేసు కొని తనువు చాలించిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు... మండలంలోని దిగువపల్లి పంచాయతీ మిట్టపల్లికి చెందిన గౌతమి(23) కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఓ ప్రైవేటు సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఈక్రమంలో అక్కడే కార్తీక్ అనే యువకుడితో పరిచయం అయ్యింది. అదికాస్తా ప్రేమకు దారి తీసింది. ఇందులో భాగంగా ఇరుకుటుంబాలను ఒప్పించి వివాహం చేసుకోవాలనుకొన్నారు. అయితే ఇరు కుటుంబాల్లోనూ పెద్దలు అంగీకరించలేదు. దీంతో గౌతమి మనస్తాపానికి గురైంది. బెంగళూరు నుంచి ఇంటికి వచ్చి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని మృతి చెందిింది. గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను స్వీకరిస్తున్న చిత్తూరు జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

## ఎప్పుడైనా మద్యం ...ఇదే తిరుపతి నగరం ప్రత్యేకం

### -చూసీచూడని ఎక్సైజ్ అధికార యంత్రాంగం

ప్రభాతవార్త-తిరుపతి:

ఆధ్యాత్మికనగరం తిరుపతిలో మందుబాబులకు ఎప్పుడు అవసరమైతే అప్పుడు మద్యం దొరుకుతున్నా తినడానికి అల్పాహారం, భోజనం మాత్రం అలా దొరకడంలేదనేది జనంలో గుప్పుమంటోంది. ఉదయం ఆరుగంటలకే మద్యం యధేచ్ఛగా దుకాణాలనుండి అమ్ముతున్నారంటే ఎక్సైజ్ అధికారుల బాగోతం ఏంటో అర్థమవుతుంది. రాత్రి 11గంటలు దాటితే రోడ్లపై ఉండే టిఫిన్ తోపుడుబండ్లు ను తరిమి తొలగించే పోలీసులకు సమయపాలన లేకుండా మద్యం దుకాణాలు తెరచి విక్రయాలు చేస్తున్నా అడగరంటే వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఇటీవల తిలక్‌రోడ్డులోని ఓ మద్యం దుకాణంలో ఉదయం 7గంటలకే మద్యం అమ్ముతుండటంతో మందుబాబులు యధేచ్ఛగా దుకాణం వద్ద నిలబడి తీసుకెళుతున్నారు. ఇలాగే తిరుపతిలోని అనేక మద్యం దుకాణాలు సమయపాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు మద్యం అమ్ముతుండటం ఆశ్చర్చంలేదు. తిరుపతి యాత్రాస్థలం కావడంతో ఇక్కడ గతంలో పరిమితంగానే ప్రభుత్వ మద్యం దుకాణాలు నడిచేవి. గత ఏడాది నుండి కూటమి ప్రభుత్వం తిరుపతిలో ఇష్టానుసారంగా ప్రైవేట్ వ్యక్తులకు మద్యం దుకాణాలు, బార్లును కేటాయించింది. దీంతో ప్రైవేట్ వ్యక్తులు, వ్యాపారులు తమ ఇష్టానుసారంగా నిబంధనలకు తిలోదకాలిచ్చేస్తున్నారు. ఇంకా కొన్ని బార్లకు వ్యాపారులు ఆసక్తిచూపడంలేదు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం ఉదయం 10గంటల నుండిరాత్రి 11గంటల వరకు మద్యం దుకాణాలు తెరచి మద్యం విక్రయాలు చేసుకోవాలి. అయితే తిరుపతిలో చాలావరకు మద్యం వ్యాపారులు కూటమి పార్టీల నేతలు కావడంతో ఎక్సైజ్ అధికారులు కూడా చూసీచూడనట్లు ఉంటున్నారు. అయితే తిరుపతిలో బస్టాండ్ సమీపం, కొర్లగుంట, తిలక్‌రోడ్డు, రైల్వేకాలనీ, లీలామహల్, తిరుచానూనురోడ్డు, రేణిగుంటరోడ్డు ప్రాంతాల్లో మద్యం దుకాణాలను ఉదయం 6గంటలకే మద్యం దుకాణాలు తెరచి అమ్మకాలు చేస్తుండటం, రాత్రి 11దాటినా మద్యం అమ్ముతుండటం ఎక్సైజ్ అధికారుల పనితీరును విమర్శిస్తోంది. నిర్ణయించిన వేళలకంటే భిన్నంగా మద్యం దోరుకుతుండటం విశేషం. యాత్రాస్థలం కావడంతో అర్ధరాత్రి కూడా యాత్రికులు తిరుపతికి చేరుకుంటున్నారు. ఇలా వీరెవరికైనా ఆకలి వేస్తే టిఫిన్‌గానీ, టీ ,భోజనం దొరకడం లేదు. అయితే మద్యం మాత్రం ఎక్కడైనా దోరుకుతుండటం కొసమెరుపు.

## బండారుపల్లిలో రైతన్న కోసం



శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 24 ప్రభాతవార్త ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో సోమవారం తెలుగు దేశం రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి సారథ్యంలో వ్యవసాయాధికారులు 'రైతన్న మీ కోసం' కార్యక్రమాలను నిర్వహించారు.ప్రజా ప్రతినిధి వ్యవసాయాధికారులు కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించుటకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశించారు.ఆయన ఆదేశాలతో తెలుగుదేశం వర్గాలు రంగంలో దిగాయి. అన్నదాత సుఖీభవ అలాగే ఒరైతులకు గుర్తింపుకార్డులకు సంబందించి వివరించారు. రైతులకు నీటి లభ్యత, లాభసాటి పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు ధరలకు సంబంధించి గురువారెడ్డి రైతులకు అర్థమయ్యేరీతిలో వివరించారు.మండల నాయకులు మాజీ సర్పంచ్ శివశంకర్‌రెడ్డి, గ్రామకమిటి అధ్యక్షుడు సుబ్రమణ్యం యాదవ్, బూత్ కమిటి కన్వీనర్లు శంకర్ంరెడ్డి, దాము,పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, శివ,వ్యవసాయాధికారి ప్రియాంక సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి బార్‌అసోసియేషన్ కొత్త కార్యవర్గం

శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా అంజూరు గిరిబాబు, పసుపులేటి పురుషోత్తం, భాస్కర్ల సారథ్యంలో ఎన్నికలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఫలితాలు ప్రకటించారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా పూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వి.మల్లికార్జునయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.తులసీరాం; సహాయ కార్యదర్శిగా ఎం నాగరాజు,కోశాధికారిగా ఏ మునిశేఖర్, మహిళా ప్రతినిధిగా ఏ సునీతలను ఎంపిక కాగా కార్యనిర్వాహక సభ్యులుగా డి.మీర్జావలి, కిరణ్‌కుమార్, సుభాష్‌లను ఎన్నుకున్నట్లు ఎన్నికలు నిర్వహించిన అధికారులు ప్రకటించారు.ఈ బార్ అసోసియేషన్ మార్చి 31,2026 వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారి అంజూరు గిరిబాబు ప్రకటించారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

శ్రీకాళహస్తి రూరల్,నవంబర్ 24 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించుటకు 'ప్రభుత్వం మీ కోసం' అనే కార్యక్రమాలను అమలు చేయమని ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామంలో కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా చెంచయ్యనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డిలు రైతుల సంక్షేమానికి నిత్యం పథకాల అమలుకు కృషి చేస్తున్నారని వివరించారు. రైతులకు సాగునీరందించుటకు ఎస్ ఎస్ కెనాల్‌ను సాధించటంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషి చేస్తే అర్థాంతరంగా ఆగిన కాలువ పనులు పూర్తి చేయటానికి సుదీర్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.ఈ కాలువ పూర్తి అయితే శ్రీకాళహస్తి మండలంలోని రైతులు సులభంగా రెండు పంటలను పుష్కలంగా పండించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాపుగున్నేరి సింగిల్ విండో అధ్యక్షులు బత్తిరెడ్డి, పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్, పార్టీ మాజీ అధ్యక్షులు కామేష్‌యాదవ్, వ్యవసాయాధికారులు రమేష్‌రెడ్డి,సురేంద్రరెడ్డి, బొల్లినేని జగన్నాథం నాయుడు, రేవిళ్ళ రమేష్, జగదీష్‌రెడ్డి, కృష్ణమనాయుడు, రమేష్‌నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సుదర్శనం ఒరెడ్డి, సతీష్, నరసయ్య, శివ,కృష్ణమనాయుడు, మణి, గంగయ్య, బాబు, సురేష్.బిజెపి నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఎంఎల్‌ఏ



శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో సోమవారం కావలి ఎంఎల్సి గ్రీష్మ, మాజీ స్పీకర్ ప్రతిభాభారతి కుటుం బసమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.ఆలయంలో నిర్వహించే రాహు కేతుదోష నివారణ పూజలను జరిపించుకోవాలని కోరగా వెంటనే వారికి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. రాహుకే తుదోష ని వారణ పూజలు జరువుకున్న వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు.వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా..!



చంద్రగిరి నవంబర్ 24 ప్రభాతవార్త చంద్రగిరిగ్రామ దేవత, సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎంఎల్‌ఏ పులివర్తి నాని అన్నారు. అమ్మవారి ఆలయ గర్భగుడి ద్వార మందిరానికి దాతల సహకారంతో రూ.10 లక్షలు విలువైన పంచలోహ తాపడం చేయించారు. ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని, ఎంఎల్‌ఏ సతీమణి పులివర్తి సుధారెడ్డి హాజరై ద్వారానికి పత్యేక పూజలు జరిపించి ప్రారంభించారు. ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సూరి స్వామి ఆధ్వర్యంలో పులివర్తి దంపతులకు అమ్మవారి దర్శనం, వేదాశీర్వాదం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ అమ్మవారి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలతో రూ.10 లక్షలు వ్యయంతో ద్వార మందిరాన్ని తయారు చేయించిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వం నుండి ఆలయానికిఅవరసరమైన అన్ని రకాల సహకారాన్ని అందిపుచ్చుకోవడంలో తనవంతు కృషి చేస్తానన్నారు.

## 27 వ తేదీలోపు దివ్యాంగులకు ఆటల పోటీలు

తిరుపతి క్రీడ, నవంబర్ 24, ప్రభాతవార్త డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ క్రీడాకారుల కోసం జిల్లా స్థాయి కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ సూచనల మేరకు తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అన్ని ఏర్పాట్లను చేపడుతుందని జిల్లా క్రీడా ప్రాధికార అధికారి ఎన్. శశిధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శాప్ ఆదేశాల ప్రకారం జిల్లా స్థాయి నుంచి బ్యాట్మెంటన్ బాయ్స్, గర్ల్స్, చెస్, అథ్లెటిక్స్ 100 మీటర్లు, 200 మీటర్లు, లాంగ్ జంప్, షాట్‌పుట్, వాలీబాల్ నాలుగు పరా క్రీడా విభాగాల్లో పోటీలను ఈ నెల 27వ తేదీ లోపు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు 26వ తేదీ శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్శిటీ స్టేడియంలో పరా క్రీడాకారులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగ క్రీడలకు ప్రోత్సాహం, అవగాహన కల్పించే లక్ష్యంతో దివ్యాగం సంక్షేమ శాఖ, పరా స్పోర్ట్స్ అసోసియేషన్ సమన్వయంతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పరా క్రీడలను మోహరించి, పోటీలలో, అవగాహన ర్యాలీలో పాల్గొనేటట్లు స్థానిక క్రీడా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచారం కోసం కె. వినోద్ 9966882029, గోపి 9059606346ను సంప్రదించాలని జిల్లా క్రీడ ప్రాధికార అధికారి శశిధర్ తెలిపారు.

## శ్రీకాళహస్తిలో ఫ్లెక్సీల లొల్లి: దళిత యువకుల అసంతృప్తి

శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీల లొల్లి చోటు చేసుకుంది.శ్రీకాళహస్తిలో రాకపోకలకు అవాంతరంగా మారిన ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధించి ప్రతి రోజూ ఉదయం ఒక్కొక్క ప్రాంతంలో వాకింగ్ వెళుతున్న మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ గమనించి తొలగిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం కమిషనర్ ఆదేశాలతో చెంచులక్ష్మీ కాలనీ వద్ద ఓ యువకుని జన్మదిన సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు.సోమవారం సచివాలయ కార్యదర్శి ఆశోక్‌కు వాటిని తొలగించటం మొదలెట్టారు.అయితే దళితులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు కనబడలేదా? అని యువకులు కార్యదర్శిని నిలదీసారు.సచివాలయ కార్యదర్శి ఆశోక్‌కు దళితులంటే ఎందుకు చులకనా? అని కయ్యూరి శశి ప్రశ్నించారు.ఎక్కడో మారుమూల ప్రాంతంలో యువకులు జన్మదిన సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే కక్ష కట్టి తీసేయటం దారుణమన్నారు.పట్టణంలోని నడిబొడ్డులో ఎన్నో ఫ్లెక్సీలు ఉండగా మారుమూల ఎవరికి ఇబ్బంది లేనిది మారుమూల ప్రాంతంలోని చెంచులక్ష్మీ కాలనీ వద్ద ఇబ్బంది ఏర్పడిందా? అని ప్రశ్నించారు. సచివాలయ కార్యదర్శి మున్సిపల్ అధికారులు,ప్లానింగ్ ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసి మరీ ట్రాక్టర్ తెప్పించి తొలగించటం గమనిస్తే దళితుల పట్ల అధికారులు తీరు అవగతమౌతుందని ఆవేదన వ్యక్తం చేసారు. తాము చలానా కడతామని బ్రతిమలాడినా ఖాతరు చేయక దళితులపై కక్ష సాధింపుగా వ్యవహరించటం దారుణమన్నారు.

**కార్యదర్శి తీరు మారాలి:జైభీమ్ నాయకుడు పులి శ్రీకాంత్** మున్సిపాలిటిలో అధికారుల తీరు ఆగమ్యగోచరంగా మారిందని జైభీమ్ పార్టీ నాయకుడు పులి శ్రీకాంత్ ధ్వజమెత్తారు.ఆయన మాట్లాడుతూ కమిషనర్‌కు మాల మాదిగ దళితులంటే కార్యదర్శికి నచ్చరని, ముందుగా చేయి తడిపితే ఓకే అంటారని, దళితులు డబ్బులు ఇవ్వరు కాబట్టి దళితులపై ప్రతాపం చూపుతున్నారని ధ్వజమెత్తారు.

## అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్‌లు



తిరుపతి,నవంబర్ 24ప్రభాతవార్త:

స్వచ్ఛమైన పాలు,క్రీమ్‌తో తయారుచేసిన ఐస్‌క్రీమ్‌ల శ్రేణికి ఆరుణ్‌ఐస్‌క్రీమ్‌ల డోనట్‌లు ఇప్పుడు అందుబా టులోకి వచ్చాయి. ఇప్పటికే అరుణ్ ఐస్‌క్రీమ్‌లు కాపాటా స్లైస్, ఐకోన్,ఐటార్, బైట్స్,బాల్‌ఐస్‌క్రీం శాండ్‌విచ్ క్యాండీ రకాలతో ఉన్న ఐస్‌క్రీమ్ డోనట్సు పరిచయం చేసింది. ఐస్‌క్రీమ్ ప్రియులకు ఉత్సాహభరితమై ఒక అనుభూతినిస్తుంది. ఈ చిన్నబైట్‌సైజ్ సరదా రుచికరమైన ఆనందాన్నిస్తుంది. అనేక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ప్రయోగాల్లో వినియోగదారుల నుండి అపూర్వమైన సానుకూల స్పందన లభించిందని ,ఐస్‌క్రీమ్ డోనట్ ప్రత్యేక రుచి,క్రీమ్ టెక్చర్ బావుందని ప్రశంసించారని ప్రతినిధి ప్రసాద్‌గుప్తతెలిపారు. 10 రూపాయలు ధరకు అరుణ్‌ఐస్‌క్రీమ్ డోనట్స్ బెల్జియన్ చాక్లెట్ ,కుకీఎస్‌క్రీమ్ వేరియంట్లలో లభిస్తుంది.

## మునీర్ అహ్మద్‌ను అభినందించిన ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి విద్య, నవంబర్ 24 ప్రభాతవార్త:



వరల్డ్ కేటిల్ బెల్ ఛాంపియన్ షిప్ అథ్లెటిక్స్‌లో సిల్వర్ సాధించిన మునీర్ అహ్మద్ షేక్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభినందించారు.సోమవారం మధ్యాహ్నం అహ్మద్ షేక్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును కలిసి తాను ఇటీవల చైనాలో జరిగిన వరల్డ్ కేటిల్ బెల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో దేశం తరుపున సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు.కాగా తాను స్టేట్ ఛాంపియన్ షిప్ ను 10 సార్లు, ఎనిమిది సార్లు కేటిల్ బెల్ నేషనల్ ఛాంపియన్ గా నిలిచినట్లు ఎమ్మెల్యేకి తెలిపారు. క్రీడా రంగంలో అహ్మద్ షేక్ ప్రతిభ యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కేఎంకే లోకేష్,గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్,రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బోధనా పకరణాలతో ఉత్తమ విద్యను అందించాలి

**తిరుపతి విద్య, నవంబర్ 24 ప్రభాతవార్త:**



పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ కార్యక్రమం అమలులో భాగంగా, తిరుపతి జిల్లాలోని పి.ఎం.శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం పద్మావతి పురం ఉన్నత పాఠశాల, తిరుపతి నందు విజయవంతంగా నిర్వహించబడింది.ఈ ట్రైనింగ్‌కు జిల్లా వ్యాప్తంగా మొత్తం 65 మంది పాల్గొన్నారు.శిక్షణను ఉద్దేశించి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ డిజిటల్ బోధనోపకరణాలతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని అన్నారు.శిక్షణ సందర్భంగా,విద్యార్థుల నైపుణ్యాలను వారి వ్యక్తిగత స్థాయికి అనుగుణంగా మెరుగుపరచడంలో పి ఎ ఎల్ యొక్క ప్రాధాన్యం,ప్రాథమిక వినియోగ విధానం, డిజిటల్ టూల్స్ ఉపయోగం,పాఠశాల స్థాయి అమలు వ్యూహాలు వివరించబడ్డాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు,సి ఎం ఓ సురేష్,ఎ పి ఓ డాక్టర్ సుధాకర్ నాయుడు,అలాగే సెక్టోరియల్ అధికారులు పాల్గొని ట్రైనింగ్‌ను పరిశీలించారు.

## ఎస్పీ డబ్ల్యు డిగ్రీ కళాశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి బహుమతి

తిరుపతి విద్య, నవంబర్ 24 ప్రభాతవార్త:



శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో తృతీయ సంవత్సరం బి.కాం చదువుతున్న విద్యార్థినికి రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి లభించింది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .తిరుమల నారాయణమ్మ తెలిపారు.శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో అద్భుతమైన ప్రతిభతో వ్యాసాన్ని రాయటం వలన లహరికి ఈ బహుమతి లభించింది అన్నారు. పోటీలలో పాల్గొని విజేతలయి నిలబడితే గెలుపులోని మాధుర్యాన్ని ఆస్వాదించవచ్చు అన్నారు.వివిధ పోటీలలో కళాశాల స్థాయి నుండి పాల్గొని బహుమతులను గెలుచుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. భగవద్గీత 700 శ్లోకాలను కంఠస్థం పట్టిన ఈ విద్యార్థిని లహరి భగవద్గీత పోటీల్లో కూడా ప్రతిసారి బహుమతిని సాధిస్తూ ఉంది అన్నారు. కళాశాల అధ్యాపకులు,కోకరికులర్ కోఆర్డినేటర్,తెలుగు విభాగాధిపతి డాక్టర్.కృష్ణవేణి, విద్యార్థినిలు అభినందించారు.

## నాన్‌టీచింగ్ సమస్యలను పరిష్కరించండి!

ఇంటర్‌డైరెక్టర్‌ను కలసిన సిబ్బంది



శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త రాష్ట్రంలోని నాన్‌టీచింగ్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రంజిత్ బాషాను కలసి మొరబెట్టుకున్నారు.ఉమ్మడి చిత్తూరుజిల్లా నాన్‌టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కందాటి విశ్వేశ్వరరెడ్డి సారథ్యంలో బృందమ్మ డైరెక్టర్‌ను కలసి తాము దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. ఎన్నో సార్లు తాము జిల్లా అధికారులను కలసి కూడా తమ సమస్యలపై విన్నవించుకున్నా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం తమ సమస్యలపై పరిష్కరిస్తారని ఆశాభావంతో వచ్చినట్లు డైరెక్టర్‌కు వివరించారు.నేడు రాష్ట్రంలో ఒకే సారి 16వేల మంది టీచింగ్ సిబ్బందిని డియస్‌సి ద్వారా నియమించిన ప్రభుత్వం నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించి తమ కుటుంబాలను ఆనందపరచాలని కోరారు. డైరెక్టర్ రంజిత్ బాషా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని భరోసాఇచ్చినట్లు వివరించారు. విశ్వేశ్వరరెడ్డితో పాటు కార్యదర్శి మాధవ్‌నివాస్, మహిళా కార్యదర్శి శిరీష, సంయుక్త కార్యదర్శి రాగదీప్తి,మనోజ్‌రెడ్డిలు ఉన్నారు.

## చిట్టత్తూరులో రైతన్న మీ కోసం

తొట్టంబేడు,నవంబర్ 24 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'రైతన్న మీ కోసం'కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ తెలుగుదేశం నాయకులు సంయుక్తంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు,సేవలకు సంబంధించి అ వగాహన కల్పించుటకు ఆదేశించింది.ఈ నేపథ్యంలో మండలంలోని చిట్టత్తూరులో గ్రామానికి చెందిన బాలాజి రెడ్డి వ్యవసాయాధికారులను ఆహ్వానించి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రాష్ట్రం,కేంద్రం అందిస్తున్న సహాయాన్ని వివరించారు. రైతులకు సరాసరి లబ్ది చేకూర్చుటకు తీసుకున్న సంస్కరణలను వివరించారు వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి, ఎఓ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలో అద్దె బస్సుల నిర్వాకం



శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలో నిర్వహిస్తున్న అద్దె బస్సుల నిర్వ హణ ప్రశ్నార్థకంగా మారింది. బస్సుల పర్యవేక్షణ పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారింది.శ్రీకాళహస్తి నుంచి పిచ్చాటూరుకు సోమవారం ఓ అద్దెబస్సు బయలు దేరింది.బస్సులో 80 మంది ప్రయాణీకులను ఎక్కించుకున్నారు. బస్సు ప్రారంభమైంది. డిజిల్ ట్యాంక్ వద్ద డీజిల్ లీకేజి అవటం ఓ ప్రయాణీకురాలు చూసి బస్సులోని ప్రయాణీకులను అప్రమత్తం చేసారు. దాంతో ప్రయాణీకులు డ్రైవర్ కండక్టర్‌ను నిలదీసారు.ప్రయాణీకురాలు గమనించకుంటే పెద్ద ప్రమాదమే జరిగేది.ప్రైవేటు నిర్వాహకులు బస్సులను తనికీ చేసుకోకుండా వ్యవహరించటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది.

## ఏరియా ఆసుపత్రిలో అడుగుపెట్టాలంటే . . .

తొట్టంబేడు,నవంబర్ 24 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నిర్వహణ అగమ్యగో చరంగా మారింది. ప్రభుత్వాలు మారినా, పాలకు లు మారినా ఆసుపత్రిలో పరిపాలనా తీరు మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుతం కూటమి పాలనలో ఆసుపత్రిలో పరిపాలనను నిత్యం శాస నసభ్యుడు, ఆయన మాతృమూర్తి పర్యవేక్షిస్తునే ఉన్నారు.ఇక్కడ పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేసారు.కానీ పగలు ఈ గది ఎప్పుడూ తాళాలు తగిలించి ఉంటుంది. ఇక ఆసుపత్రిలో ప్రధాన గేట్ నుంచి లోపలకు ప్రవేశించాలంటే క్యాటిల్ గార్డ్ ధ్వంసం అయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది.ఇక్కడకు అత్యవసర కేసులు వస్తుంటాయి. ప్రమాదంలోని కేసులను రెఫర్ చేస్తారు.ఇక్కడ క్యాటిల్ గార్డులు కాలువలో వంగి పోయి ఇబ్బందిగా మారింది.ఇక్కడ ద్విచక్రవాహనాలు దాటాలంటే ఆగమ్యగోచరంగా మారింది. ఏదో పెద్ద ప్రమాదం జరగకముందే దానిని అధికారులు బాగు చేయాల్సి ఉంది.

## పరశురామేశ్వరుని సన్నిధిలో విద్యార్థులు

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని సన్నిధిలో సోమవారం గంగవరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 50 మంది 9,10వ తరగతి చదివే విద్యార్థులను ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా దర్శించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ చెంగల్‌రెడ్డి వారి విద్యార్థులతో ఇక్కడకు వచ్చారు. జిల్లాలోని ప్రముఖ శైవాలయాల్లో గుడిమల్లం పురావస్తు శాఖలో ఉన్న ఆలయం.ఇది చారిత్రకు నిదర్శనంగా ఉంది.ఇక్కడకు వచ్చిన విద్యార్థులకు ఆలయ మాజీ ఛైర్మెన్ బత్తలగిరినాయుడు, ఆలయ ఇఓ రామచంద్రారెడ్డిలు స్వాగతం పలికారు.ఆలయ ప్రాశస్త్యం గురించి ఆలయ వేదపండితులు వంశీ వివరించారు.ఆలయంలో వచ్చిన భక్తులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు.

# తిరుపతి డివిజన్

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ అజెండా

-అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే పులివర్తి నాని



*తిరుపతిరూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:* వైసిపి పాలకులు రాష్ట్రాన్ని అప్పులబారిన పడేసారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర అభివృద్ధి- సంక్షేమాల దిశగా పరుగులు పెడుతుందన్నారు. సోమవారం తిరుపతిరూరల్ మల్లంగుంటలో 'అన్నదాత సుఖీభవ' ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులకు సంవత్సరానికి రూ.20.000 రుపాయాలు ఇస్తామని చెప్పిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. ఆగష్టు, నవంబర్ నెలల్లో రెండు విడతలుగా మొత్తం రూ.14000 రుపాయాలను రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోమొత్తం 26,062 మంది రైతులకు రూ.17.61కోట్లరుపాయాలుజమచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం పార్టీ మూల సిద్ధాంతంలోనే రైతు సంక్షేమం ఉందని, పార్టీ జెండాలో నాగలి గుర్తు, రైతుల పట్ల కట్టుబాటుకి నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్ళి పథకాన్ని వివరించడం ద్వారా ప్రభుత్వం సంపూర్ణ పారదర్శకతను పాటిస్తుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేజీకి రూ. 8రుపాయాలు సబ్సీడి అందించిందని చెప్పారు. అలాగే రైతు కోసం వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, గోకులం షెడ్లు, విత్తనాలు, ఎరువులు, డ్రిప్ పైపులు వంటి సబ్సీడీ వస్తువులు పెద్ద ఎత్తున అందించిందని వివరించారు. మల్లంగుంటలో రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించేందుకు రూ.1.50 కోట్ల రుపాయాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పార్లపల్లి మునికృష్ణారెడ్డి, అవిలాల దిలీప్‌యాదవ్, పోట్టేలి మునస్వామి యాదవ్, పుదిపట్ల సర్పంచ్ బడి సుధాయాద్, మండల వ్యవసాయధికారి ఏవి సుబ్బారావు పాల్గొన్నారు.

## మండలంలో రైతన్న-మీకోసం కార్యక్రమం ప్రారంభం

**పుత్తూరు రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త:** నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజిమాధవయ్య సూచనల మేరకు పుత్తూరు మండలం వేపగుంట గ్రామ పంచాయతీలో రైతన్న-మీకోసం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని అందజేసి పథకాలను వివరించి, రైతాంగం సమస్యలు టీడీపీ నాయకులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు బాలాజీ, వ్యవసాయ శాఖ ఏడీఏ లక్ష్మిదేవి, ఏవో కోదండయ్య, వీఏఈ మురళి, వీఏఎస్ ఎస్.శ్రీదేవి, ఏహెచ్ఏ పి.రామచంద్రారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అబ్దుల్, రైతులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ

**పుత్తూరు రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెడికల్‌కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత జగన్, మాజీ మంత్రి రోజా పిలుపు మేరకు కోటి సంతకాలసేకరణ కార్యక్రమం పుత్తూరు మండలం తడుకు పంచాయతీలో నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెయ్యి మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం



**కేవీబీ పురం, నవంబరు 24 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కేవీబీ పురం ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి భక్తులు కన్నెపూజ స్వాములు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వెయ్యి మంది అయ్యప్ప భక్తులు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వాములు అన్నదానం నిర్వహించి పూజలు చేశారు.

## క్రషర్ నిర్మాణం నిలిపి వేయాలి

**కేవీబీ పురం, నవంబరు 24 ప్రభాతవార్త:** మండలంలోని ఎగువపూడి గ్రామంలో క్రషర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎగువపూడి, రంగయ్యగుంట, దిగువపూడి, పీసీకే పురం పరిసర గ్రామాల ప్రజలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ క్రషర్ ప్రారంభిస్తే మాకు అనేక రకాల జబ్బులు వస్తాయని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తోందని ఆరోపించారు. పాఠశాలల పిల్లలు, విద్యాసంస్థలు ఉన్నాయని, బాంబు పేలుళ్ళ శబ్దాలకు గోడలు కూలుతాయని వారు ఆరోపించారు. అనంతరం తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేయడంతో ఆయన సమాధానం ఇస్తూ మీగ్రామానికి యంత్రాలు వస్తే మీరు మా దృష్టికి తీసుకువస్తే మేము లైసెన్స్ రద్దు చేసి క్రషర్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ రాజు, రాములు, సర్పంచ్ చెంగమ్మ, సీపీఎం నాయకులు జనార్ధన్, నాగరాజు, మనోహర్, రవి పాల్గొన్నారు.



## ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ చినబాబుకు సన్మానం

విజయపురం, నవంబరు 24 ప్రభాతవార్త:



చిన్న తరహా పరిశ్రమల డైరెక్టర్(ఎంఎస్‌ఎంఈ) చినబాబును మండలంలోని క్షూరికాపురంకు చెందిన మాజీ ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకుడు గజేంద్ర శాలువతో సత్కరించారు. ఆయనకు మరిన్ని పదవులు రావాలని ఆకాక్షించారు.సర్పంచ్ శేఖర్, నాయకులు బాలాజీ, సుధాకర్‌నాయుడు, పాల్గొన్నారు.

## వృద్ధురాలి ఆత్మహత్య



సత్యవేడు, నవంబరు 24 ప్రభాతవార్త:

సత్యవేడు పట్టణంలో నివసిస్తున్న వృద్ధురాలు రాజేశ్వరి(76) ఉరేసుకుని మృతి చెందింది. ఎస్ఐ రామస్వామి కథనం మేరకు... పట్టణంలోని గంగమిట్ట ప్రాంతంలో నివసిస్తున్న రాజేశ్వరి వివిధ రకాల పండ్లు విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తూ వస్తున్నారు. రాజేశ్వరికి సంతానం లేకపోవడంతో పాటు భర్త కూడా ఇది వరకే మరణించారు. ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ వస్తున్న రాజేశ్వరికి కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో అనారోగ్యం భరించలేక జీవితంపై విరక్తి చెందిన రాజేశ్వరి ఆదివారం రాత్రి ఉరేసుకుని మృతి చెందింది. దీనిపై రాజేశ్వరి అక్క కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ని కోరిన ఎమ్మెల్యే

సత్యవేడు, నవంబరు 24 ప్రభాతవార్త:




సత్యవేడు నియోజకవర్గం కేవీబీ పురం మండలంలోని పెద్ద రాయలచెరువు వరద బాధిత గ్రామాల్లో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులను కోరారు. సోమవారం ఎమ్మెల్యే తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి విన్నవించారు. ఈ మేరకు తన నియోజకవర్గంలో సుమారు 320 మంది మత్స్య కార్మికులకు వరద సాయం కింద బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేని కోరారు. నారాయణవనంలో 20 మంది చేనేత కార్మికులకు బియ్యం పంపిణీ పెండింగ్‌లో ఉందని, త్వరగా వారికి కూడా పంపిణీ చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో రేషనలైజేషన్ పేరిట రద్దు చేసిన పాఠశాలలను పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తన వినతులకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. సత్యవేడు-మదనపల్లి బస్సును పునరుద్ధరించాలని తిరుపతి ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను కోరారు.

## జగన్నాథపురం శివాలయంలో పూజలు



విజయపురం, నవంబరు 24 ప్రభాతవార్త:

మండలంలోని జగన్నాథపురం శ్రీరామనామ క్షేత్రంలోని శివాలయంలో తమిళ నెల కార్తీక సోమవారం సందర్భంగా పూజలు నిర్వహించారు. శివునికి అభిషేకం నిర్వహించి, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఆలయ పురోహితులు రాంప్రసాద్‌శర్మ తీర్థ ప్రసాద వియోగం నిర్వహించారు.

## కోసలనగరంలో రైతన్న మీ కోసం కార్యక్రమం

విజయపురం, నవంబరు 24 ప్రభాతవార్త:



మండలంలోని కోసలనగరం ఆఎస్‌కే ఆవరణలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏవో రజనీకుమారి నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన రైతు భరోసా మంజూరు పత్రాలను జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, టీడీపీ సీనియర్ నాయకులు మునిభాస్కర్‌రాజు చేతులు మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, నాయకులు సమరసింహారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# బంగారుపేట నుండి నిడిగల్లు రోడు నరకమే!



వెంకటగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త: బంగారుపేట నుండి పిగిలాం మీదుగా హస్తకావేరి వరకు ఉన్న రోడ్డు గుంతలమయంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న రోడ్డు గుంతలను పూడ్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నియోజక వర్గ కార్యదర్శి పి బాలకృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న పిగిలాం రోడ్డు గుంతలను పూడ్చాలని సిపిఐ, రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటగిరి నుండి బంగారు పేట నుండి హస్తకావేరి నుండి వెళ్ళే రోడ్డు మార్గం మొత్తం 15 కిమీ దూరం ఉంటుంది. ఐతే ప్రయాణం చేయడానికి మాత్రం సుమారు గంటన్నర సమయం పడుతుందని దానికి కారణం రోడ్డు గుంతల మయంతో ఉండడం బాధాకరమని అన్నారు. నిడిగల్లు రైల్వే స్టేషన్ సమీపంలో ఒక కల్వర్టు దెబ్బతిని ఉంది అందువలన ఈ కాలవ గుండా రైతులకు నీటిపారుదల అవకాశం ఉంది ఐతే కాల్వ మొత్తం పిచ్చి మొక్కలతో పూడి పోయి ఉందని దీని వల్ల రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్లు ఇంత అధ్వానంగా గుంతలమయంతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న ఆర్ అండ్ బి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రోడ్డుకి అటు ఇటు వైపు ఉన్న గ్రామాల రైతులను సమీక రించి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటు ందని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో నియోజక వర్గ సిపిఐ నాయకులుముని కృష్ణారెడ్డి, మునీంద్ర, అజయ్ రైతులు పెంచలరెడ్డి, జయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎఎంసి అభివృద్ధికి సహకరించండి



సూళ్లూరుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త: సూళ్లూరుపేట అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ అభివృద్ధికి సహకరించాలని ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్ సోమవారం రాష్ట్ర ఎఎంసి డైరెక్టర్ విజయసునీతను కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కెటింగ్ కమిటీలో ప్రస్తుతం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కొరత ఉందని, వీటిని భర్తీ చేసేందుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మార్కెటింగ్ యార్డులో రైతులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు మార్కెటింగ్ యార్డు పరిధిలో రోడ్లు అవసరమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని సిమెంటు రోడ్లు మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న మార్కెటింగ్ కమిటీ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. అందుకు రాష్ట్ర ఎఎంసి డైరెక్టర్ విజయసునీత సానుకూలంగా స్పందించి పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని ఆకుతోట రమేష్‌కు హామీ ఇచ్చారు.

## ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం



సూళ్లూరుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహించారు. ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తుల దినంలో వివిధ శాఖలకు సంబంధించి ప్రజలు అందజేసిన వినతిపత్రాల్లోని సమస్యలు త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.

## అన్నదాత ఇంట.. లాభాలు పండాలి

కోట, నవంబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'రైతన్నా నీ కోసం' వారోత్సవాలను నిర్వహిస్తుందని మండల వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్ చెప్పారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌తో కలిసి 'రైతన్నా నీ కోసం' వారోత్సవాల గురించి వివరించారు. ప్రతి మూడు కుటుంబాలను కలిపి ఒక క్లస్టర్‌గా విభజించి ఒక్కొక్క బృందం రోజు 90 గృహాలను సందర్శించాలని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించిన ప్రకారం రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్య అభివృద్ధి అంశాల్లో శాశ్వత మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా వీటిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఏ సహాయకులు, పశుసంవర్ధక, మత్స్య సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్లు, వ్యవసాయ కమిటీలు, ప్రతినిధులతో మార్కెటింగ్ కమిటీ సభ్యులు భాగస్వామ్యం కావాలన్నారు.

## కోటలో ఉచిత నేత్ర వైద్యశిబిరం



కోట, నవంబర్ 24 ప్రభాతవార్త : సాయిబాబా మందిరంలో సోమవారం నెల్లూరు వాసన్ ఐ కేర్ కంటి వైద్యశాల సౌజన్యంతో మండల పరిధిలోని చెందోడు గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సారంగం విజయభాస్కర్ ప్రారంభించారు. ముందుగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ మాట్లాడుతూ కోట మండలంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కంటి వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, పిఆర్ఓ కృష్ణ, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

## కొక్కుపాడులో రైతన్నా మీ కోసం



కోట, నవంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని కొక్కుపాడు గ్రామంలో సోమవారం 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతుల కోసం అన్ని శాఖల అధికారులను వారంరోజులు పాటు ఇళ్లకు పంపించి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరిస్తారని తెలిపారు. సమాజంలో మారుతున్న అలవాట్లకు అనుగుణంగా రైతులు సాగు పద్ధతులను మార్చు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఎఎంసి చైర్మన్ దారా ప్రమీల, ఎంపిటిసి దారా సురేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మస్తాన్‌బాషా, వాకా విజయభాస్కర్‌రెడ్డి, పలగాటి జితేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



బాలాయపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కురుగొండ్ల తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గ్రీవెన్స్ ప్రజాదర్బార్ పాల్గొని ప్రజల నుంచి పలు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని, వచ్చిన అర్జీల సమస్యలను పరిష్కరించాలని పరిష్కారం కాకుంటే కారణాలను ప్రజలకు తెలియచేయాలని లేకుంటే అధికారులపై కూడా చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. మండల సమాఖ్య కార్యాలయంలో వెంకటగిరి శాసనసభ్యులు గ్రీవెన్స్ ప్రజాదర్బార్ జరిగింది. మేల్చూరు, పెరిమిడి, అక్క సముద్రం, వెంగమాంబపురం ఇంకా పలు గ్రామాల నుంచి భూ సమస్యలు, పెన్షన్లు, గృహ నిర్మాణాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలపై ప్రజలు విరివిగా వినతులు అందజేశారు. వెలుగు సిబ్బంది పూలతో స్వాగతం పలికారు. ఈ ప్రజాదర్బార్‌లో ఎమ్మార్వో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో నారాయణ, వెలుగు ఏపిఎం కిరణ్, ఎంఈఓ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రావి సత్యమనాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, సర్పంచి దట్టం అంజలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి




శ్రీకాళహస్తి, నవంబర్ 24 ప్రభాతవార్త: నేడు రాష్ట్రంలోనూ, కేంద్రంలో పరిపాలిస్తున్న పార్టీలు నిరుపేదల జీవితాలతో చెలగాట మాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని ఎపిసిసి పరిశీలకులు సుధారామకృష్ణన్ అన్నారు. సోమవారం సంగతన్ శ్రీజన అభియాన్‌లో భాగంగా ఆమె శ్రీకాళహస్తికి వచ్చారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు బాలగురువం బాబు అధ్యక్షత వహించగా శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి పర్యవేక్షించారు. పరిశీలకులు సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ నేడు భారత దేశంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. ఆమె పార్టీ వర్గాలకు దిశ దెశ నిర్దేశం చేస్తూ నేడు పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసుకోవటానికి ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశీలకులు మదనమోహన్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకటనరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శబరి రాజన్‌రెడ్డి,మురళి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనుగౌడ్,ఎస్‌టి జిల్లా సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వరనాయక్, ఓబిసి సెల్ జిల్లా అధ్యఓఉడు బాలరాజు,మైనారిటి సెల్‌జిల్లా అధ్యక్షులు ఫయాజ్, ఎస్ఎస్‌యువై జిల్లా అధ్యక్షుడు శివబాలాజి, కేకేసి జిల్లా అధ్యక్షుడు బి.,చిరంజీవులు, మైనారిటి ఉపాధ్యక్షులు రాజిక్,కేకేసి ఉపాధ్యక్షులు కృపానందం,జిల్లా కార్యదర్శి ఇళయరాజ, ఎంకే.మణి, పార్టీ నాయకులు తిరుమల, సురేంద్రరెడ్డిఆంటోని, నవీన్, కామినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల అభ్యున్నతే కూటమి లక్ష్యం : ఏఎంసీ చైర్మన్



వెంకటగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త: రైతన్నల అభ్యున్నతే కూటమి ప్రభుత్వాలు లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖకు సంబంధించి సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ నందు గల వెంకటగిరి, డక్కిలి,బాలాయపల్లి మండలాలకు సంబంధించిన క్లస్టర్ల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. రైతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ నగదీస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతుల యొక్క వివరములను తెలుసుకొని ఏపీ ఏఐఎంఎస్ యాప్ నందు రైతు వివరములను నమోదు చేయడము జరిగినది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పి.సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకులుకె శ్రీ ప్రియ, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక చేయూత



వాకాడు, నవంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీపట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తన్నమాల రామిరెడ్డి, దేవిరెడ్డి వసంత కుమార్‌రెడ్డి, చిట్టమూరు రుక్మినమ్మల కుటుంబ సభ్యులు రామిరెడ్డి వేంకట రామిరెడ్డి, హైమావతమ్మల ఆర్థిక సౌజన్యంతో నెల్లూరు జిల్లాకు చెందిన వరలక్ష్మి, శ్రీనివాసాచార్యులు, భార్గవ శేష సాయి కుటుంబాలకు సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ దాతల దాతృత్వంతో ఆర్థిక సహాయాన్ని, ఫల సరుకులు, కూరగాయలను అందించామని మునుముందు దాతల దాతృత్వంతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నామన్నారు.

## రైతన్నా.. మీకోసం కార్యక్రమం : ఎమ్మెల్యే



దొరవారిసత్రం, నవంబర్ 24 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండలం తనియాలి గ్రామ పంచాయతీ వేటగిరి పాలెంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడు తూ రైతులకు వ్యవసాయం పూర్తిగా లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్యక్రమం మొదలుపెట్టారని తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సరే ప్రతి ఒక్క పథకాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ముప్పళ్ళ శ్రీహరి రెడ్డి, డైరెక్టర్లు విజయ్, సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దంత సంరక్షణ పట్ల శ్రద్ధ చూపాలి




వెంకటగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త: దంత సంరక్షణ పట్ల విద్యార్థులు శాతసోపాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మధుసూదన్‌రావు తెలిపారు. ఈ ఎస్ఎస్ డిగ్రీ కళాశాల, వారు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపును యూనిట్ 1 ఆధ్వర్యంలో బుసపాలెం గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. మెడికల్ క్యాంపు క్యాంపులో డాక్టర్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు డి.రవి శంకర్, జి.నాగూర్, తెలుగు అధ్యాపకులు రమేష్ మరియు స్కూల్ హెడ్ మాస్టర్, అంగన్వాడీ స్కూల్ సిబ్బంది,కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులకు టూత్ పేస్ట్, బ్రష్‌లను అందచేశారు.

## దివ్యాంగుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



గూడూరు, నవంబర్ 24 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్ల మోహన్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గ దివ్యాంగుల విభాగ నాయకులతో కలిసి గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, ఏవో శిరీషకి తమ పరిధిలో ఉన్న పలురకాల దివ్యాం గుల సమస్యల పరిష్కారం కొరకు అర్జీ అందజేసారు. ఈ సందర్భంగా దివ్యాంగ విభాగ నాయకులు మాట్లాడుతూ డీఎల్సీ జిల్లాస్థాయి దివ్యాంగ నాయకులు జిల్లా అధికారులతో జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశం నిర్వహించాలన్నారు. దివ్యాంగుల కుటుంబాలకు ఉచిత ఏపీఎస్పీడీసీఎల్ కరెంట్ సదుపాయాన్ని కల్పించాలని, వివిధ అంశాలపై వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర నాయకులు ఆవుల నాగేంద్ర, నగర అధ్యక్షులు సుభాన్ భాష, తడ ప్రభుదాస్, బండి పోలయ్య, తులసి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



గూడూరు, నవంబర్ 24 ప్రభాతవార్త : రూరల్ మండల పరిధిలోని పోటుపాలెం గ్రామంలో శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రైతన్నల సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన నాయకులతో కలిసి ప్రతి రైతు ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రెండు విడతలగ రైతుల ఖాతాలో నగదును జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభి రామిరెడ్డి, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండ రామచంద్రారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సోమిశెట్టి చెంచురామయ్య, తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, మన్నారపు నరేష్, వాటంబేడు హరి, సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు గాలి ప్రకాష్ నాయుడు, ఏడి గోపీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కడప జిల్లాకు రెండు ట్రోఫీలు

**అండర్ 14 హాకీ ఛాంపియన్లుగా కడప -రన్నరప్‌గా విశాఖపట్నం, అనంతపురం**



చంద్రగిరి, నవంబర్ 24 ప్రభాత వార్త: రాష్ట్ర స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 హాకీ పోటీలలో వైఎస్ఆర్ కడప జిల్లా బాలురు బాలికలు రెండు ట్రోఫీలను కైవశం చేసుకుని ఛాంపియన్లుగా నిలిచారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌ను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అట్టహాసంగా నిర్వహించారు. మూడవ రోజు సోమవారం జరిగిన ఫైనల్స్‌లో బాలుర విభాగంలో వైఎస్ఆర్ కడప-విశాఖపట్నం జట్లు తలపడ్డాయి. ఈ పోటీలో కడప జట్టు 5/1 స్కోర్‌తో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుని ట్రోఫీ అందుకున్నది. విశాఖపట్నం జట్టు రన్నరప్‌గా నిలిచింది. బాలికల విభాగంలో వైఎస్ఆర్ కడప జిల్లా-అనంతపురం జట్లు పోటీ పడ్డాయి. ఇందులో కడప జట్టు 4/1 స్కోర్‌తో ఏకపక్ష విజయంతో ట్రోఫీని కైవశం చేసుకున్నది. అనంతపురం జట్టు రన్నరప్‌గా నిలిచింది. కాగా అంతకుముందు జరిగిన బాలుర విభాగం మొదటి సెమీఫైనల్స్‌లో విశాఖపట్నం-తూర్పు గోదావరి జట్లు తలపడగా విశాఖపట్నం జట్టు 4/0 స్కోర్‌తో అద్భుత విజయం సొంతం చేసుకున్నది. రెండవ సెమీ ఫైనల్స్‌లో కడప-అనంతపురం జట్లు పోటీ పడగా కడప 5/0 స్కోర్‌తో ఘనవిజయాన్ని సాధించింది. మూడవ సెమీ ఫైనల్స్‌లో ఈస్ట్ గోదావరి - అనంతపురం జట్లు పోటీ పడగా 3/0 స్కోర్‌తో ఈస్ట్ గోదావరి విజయం సాధించింది. బాలికల విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ కడప- విశాఖపట్నం జట్లు తలపడగా కడప జట్టు 7/0 స్కోర్‌తో సునాయసంగా ఘనవిజయాన్ని అందుకున్నది. రెండవ సెమీ ఫైనల్స్‌లో అనంతపురం-ఈస్ట్ గోదావరి మధ్య సాగిన పోరాటంలో 4/0 స్కోర్‌తో అనంతపురం జట్టు ఘన విజయం సాధించింది. మూడవ సెమీ ఫైనల్స్‌లో విశాఖపట్నం-ఈస్ట్ గోదావరి తలపడగా 2/1 స్కోర్‌తో విశాఖపట్నం విజయం సాధించింది.

# గూడూరు డివిజన్

## నారాయణలో ప్రాంగణ ఎంపికలు




గూడూరు, నవంబర్ 24 ప్రభాతవార్త : పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్లేస్మెంట్ డ్రైవ్ అత్యంత విజయవంతంగా పూర్తయింది. ప్రముఖ సంస్థలు క్యాంపస్ సందర్శించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో ప్రధానంగా పాల్గొన్న సంస్థలు: ష్నీడర్ ఎలక్ట్రిక్, అశోక్ లేలాండ్, ఏటిసి, టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పాల్గొని రాత పరీక్షలు, టెక్నికల్ రౌండ్లు, హెచ్.ఆర్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల్ని ఎంపిక చేశాయి. ఈ కార్యక్రమంలో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు, నెల్లూరు నుంచి మొత్తం 395 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఎంపిక కావడం కళాశాలకు ఎంతో గర్వకారణం. కళాశాల మేనేజ్ మెంట్ డైరెక్టర్ వినయ్, డైరెక్టర్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ మా విద్యార్థులు చూపించిన నైపుణ్యాలు, ప్రతిభ నిజంగా ప్రశంసనీయమైనవి. పరిశ్రమలకు సరిపడ నైపుణ్యాలను అందించడంలో కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుంది. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పట్ల రిక్రూట్మెంట్ టీమ్స్ ప్రశంసలు వ్యక్తం చేశాయి. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విశ్వక్సేన రెడ్డి, మాట్లాడుతూ ప్లేస్మెంట్ డ్రైవ్‌కి సెలెక్ట్ అయిన విద్యార్థులని అభినందించారు. ప్లేస్మెంట్ అధికారులు డాక్టర్ డా. రాజేష్ రెడ్డి, వి సందీప్‌రెడ్డి, వివిధ విభాగపు అధ్యాపకులు, నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## చెరువు కట్ట...ధ్వంసంపై ఫిర్యాదు

గూడూరు రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంతదాసు పల్లి చెరువు కట్ట ధ్వంసం పై గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇరిగేషన్ ఏఈ సురేష్ బాబు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ సంతదాసు పల్లి గ్రామ చెరువు కట్టను సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి హిటాచీతో ధ్వంసం చేశారన్నారు. నీటి సంఘం అధ్యక్షులు ఇనుకుర్తి వెంకటేశ్వర్లు నాయుడు తనకి సమాచారం అందించడంతో వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

## రైతన్న మీ కోసం కార్యక్రమం

వాకాడు, నవంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు సంబంధించి రైతన్న మీ కోసం కార్యక్రమం ఇంటింటికి వెళ్ళి రైతులకు సంబంధించి సర్వే జరుగుతుందని మండల వ్యవసాయాధికారిణి ఆర్నూరి దీప పేర్కొన్నారు. ఈ సర్వేలో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్ఓ, ఇంజనీరింగ్ సమాయకులు, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ సహాయకులు టీమ్‌గా ఏర్పడి సర్వే చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సర్వే ఈ నెల 24వ తేది నుంచి 29వ తేది వరకు మొత్తం ఆరు రోజులు సర్వే జరుగుతుందని ఈ సర్వేకు అందరు రైతులు సహకరించాలని కోరారు.

## కళ్యాణ మండపాల నిర్మాణానికి స్థల పరిశీలన



కాణిపాకం, నవంబర్ 24 ప్రభాతవార్త: శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అతిధి గృహం, రెండు సామూహిక కళ్యాణ మండపాలను నిర్మించ డానికి కావలసిన స్థలాన్ని దేవాదాయశాఖ తిరుపతి ఆర్జెసీ చంద్రశేఖర్ ఆజాద్ సోమవారం ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. కాణిపాకం దేవస్థానం అభ్యర్థన మేరకు రూ.25 కోట్లతో టీటీడీ ఆధ్వర్యంలో కాణిపాకం దేవస్థానంలో ఒక అతిథి గృహం, రెండు సామూహిక కళ్యాణ మండపాలను నిర్మించడానికి నిధుల మంజూరుకు టీటీడీ పాలకమండలిలో తీర్మానం చేసిన విషయం విధితమే. ఈమేరకు సంబందిత నిర్మాణాల స్థలాలను ఆర్జెసీ చంద్రశేఖర్ ఆజాద్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ కలసి పరిశీలించారు.అలాగే ప్లాన్‌లను పరిశీలించారు. అనంతరం దేవస్థాన అన్నదాన భవన , లడ్డుపోటు, పడితరం స్టోర్‌లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో చిత్తూరు దేవాదాయశాఖ ఏసీ చిట్టెమ్మ, ఏఈఓలు ధనుంజయ, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించండి



తిరుపతి విద్య, నవంబర్ 24 ప్రభాతవార్త: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమాజాన్ని చైతన్యపరిచేలా చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,అలాగే అంతరించిపోతున్న తెలుగు భాష పరిరక్షణకు కార్యక్రమాలు చేపట్టాలని ఎ.పి తెలుగు,సంస్క ృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్ శరత్ చంద్ర కోరారు.పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ కార్యవర్గ సభ్యులు సోమవారం తిరుపతి శ్రీ పద్మావతి వర్సిటీలోని సావేరి విశ్రాంతి గృహంలో అకాడమీ చైర్మన్ ను కలిశారు.ఈ సందర్భంగా మెమెంటో, శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తిరుపతి చాప్టర్ చైర్మన్ డా.జిఎస్. ప్రసాద్ మాట్లాడుతూ పిఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకలాపాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ కార్యదర్శి దుద్యాల చంద్రమోహన్, కోశాధికారి కె.మధుసూదన్, కార్యవర్గ సభ్యుడు ఆర్సీ కృష్ణస్వామిరాజు,పూర్వ చైర్మన్ ఆచార్య త్రిపుర సుందరి,సభ్యులు రవీంద్ర పాల్గొన్నారు.

## గంట వ్యవధిలోనే తల్లి చెంతకు బిడ్డ

తిరుచానూరు, నవంబర్ 24 ప్రభాతవార్త: కార్తీక బ్రహ్మోత్సవాల్లో దర్శనానికి తల్లిదండ్రులతో విచ్చేసి తప్పిపోయిన రెండు సంవత్సరాల చిన్నారిని టెక్నాలజీ సహాయంతో గంటలోపే చేదించి తల్లి చెంతకు బిడ్డను పోలీస్ శాఖ అందజేశారు. తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ ఎస్సై సాయినాథ్ సమాచారం మేరకు తిరువల్లూరు జిల్లా తమిళనాడుకు చెందిన తండ్రి సురేందర్, తల్లి సుమన్, తన చిన్నారి రెండు సంవత్సరాల దాన్వితో కలసి అమ్మవారి దర్శనానికి వచ్చారు. అధిక రద్దీ కారణంగా తమ బాలిక తప్పిపోవడంతో తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుటా హుటిన స్పందించిన పోలీసులు తిరుపతి ఎస్పీ ఆదేశాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సీసీ కెమెరాలు పర్యవేక్షించి గంటలోపే బాలికను కనిపెట్టి తల్లి చెంతకు చేర్చారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు జిల్లాలో పోలీస్ యంత్రాంగం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, తమ బిడ్డను తిరిగి అందించినందుకు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భోగరాజు చిత్రపటానికి పుష్పాంజలి



తిరుపతి,నవంబర్ 24ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాబి సీతారామయ్య సేవలతో సామాన్య మధ్య తరగతివర్గాల ప్రజలు అభివృద్ధికి బాటలు వేశారని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకుడు చిత్రపు హనుమంతరావు తెలిపారు.బోగరాజు సీతారామయ్య జయంతిసందర్భంగా సోమవారం చిగోరా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో చిగోరా వ్యవస్థాపకుడు చిత్రపు హనుమంతరావు, బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొట్టేసుబ్రమణ్యంరెడ్డి, పిఆర్ఎల్ కుమార్, విశ్రాంత డిప్యూటీ ఈఓ కృష్ణమూర్తిరెడ్డి, తిరుపతి కోఆపరేటివ్‌బ్యాంకు మాజీ మేనేజర్ విజయాభాస్కర్‌రెడ్డి తదితరులు పుష్పాంజలి ఘటించారు.

## రైతుల సంక్షేమం కోసమే... రైతన్న మీకోసం



రేణిగుంట, నవంబర్ 24 ప్రభాతవార్త: మండలం గాజులమండ్యం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం సోమవారం జరిగింది.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు. రైతులకు ఖరీఫ్, రబి సీజన్లో అవసరమైన యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు రైతన్న మీకోసం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమం కోసం కీలక ప్రణాళికలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా రైతులకు చేరాల్సిన లబ్ధిని ఇంటింటికి అందజేస్తామన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లకు అవసరమైన యూరియా సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉందనీ, ఎకరాకు కనీసం మూడు బస్తాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. డ్రోన్ సహాయంతో ఒక ఎకరాకు 6 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చుని, రోజుకు డ్రోన్‌తో 30 ఎకరాలు వరకూ స్ప్రేయింగ్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ప్రసాదరావు, రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కరరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మునుస్వామి నాయుడు, చిన్న రెడ్డి, మండల విఏఓ, వీఆర్ఓలు, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో టిడిపి నేత పోతుగుంట



తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి: టిడిపి రాష్ట్రనేత పోతుగుంట విజయబాబు సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు.ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.